## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే..
### తాండూరు పట్టణ సిఐ సంతోష్‌కుమార్

**తాండూరు, జనవరి 10, ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదంటూ తాండూరు పట్టణ సిఐ సంతోష్‌కుమార్ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన అంతారం గ్రామానికి చెందిన గుండప్ప, కరణ్‌కోట్ గ్రామానికి చెందిన ఎల్లప్పలకు వికారాబాద్ జిల్లా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ఒక్కొక్కరికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ. 1000 జరిమానా విధించినట్లు సిఐ సంతోష్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారితో మరో 13మంది మందు బాబులకు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధించినట్లు వివరించారు. అంతేకాకుండా నిబంధనలు విరుద్దంగా వాహనాలు నడిపిన 15మంది మైనర్లకు, వారికి వాహనాలు ఇచ్చిన యజమానులకు కూడా ఒకొక్కరికి రూ.2500 జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు. పట్టణంలో ఎరవైనా మద్యం సేవించి వాహనాలు నడిపినా, రోడ్డు నిబంధనలు పాటించని వారిపై చట్టరిత్య కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## శ్రీవారిని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శుక్రవారం తెల్లవారు జామున తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలు సుఖ సంతోషాలతో వర్దిల్లాలని స్వామి వారిని కోరినట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, చామల రఘుపతిరెడ్డి, ఎస్.కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



శ్రీవారి సన్నిధిలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



గ్రామపంచాయతీ భవన నిర్మాణం శిలాఫకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

## అభివృద్ధికోసం ప్రభుత్వం అన్నివిధాలుగా కృషి
### చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట జనవరి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాల అభ్విద్ధికోసం ప్రభుత్వం కృషి చేస్తోందని చెవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, 20 లక్షల రూయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అదే విధంగా మండల కార్యలయంలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. చెక్కుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపీడీవో అనురాధ, ఏఎంసీ చైర్మన్ గీతాసింగ్, వైస్ చైర్మన్ మాలీసు బల్వంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ సామ వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి శేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు నర్సింహారెడ్డి, ఖదీర్, రాములు, సీనీయర్ నాయకులు ఇక్బాల్, ప్రభాకర్‌రెడ్డి, ఎస్ బాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
### మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి



క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, జనవరి 10, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని పెంపొందిస్తాయని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం ఇందూరులో నిర్వహించిన ఐపిఎల్ క్రికెట్ టోర్నమెంటును ఎస్.నారాయన్‌రెడ్డి, పటేల్ శ్రీశైలంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి, పటేల్ శ్రీశైలం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువకులలో ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని, అంతెగాకుండా క్రీడలతో స్నేహ సంబందాలు బలపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, తట్టెపల్లి సోసైటి డైరెక్టర్లు మంకాల నరేందర్, ఉప్పరి మల్లేశం, మాజీ సర్పంచ్ ప్రకాష్, నాయకులు గిర్మాపూర్ రాంరెడ్డి, బందెప్ప, మధుసుధన్‌రెడ్డి, ఐపిఎల్ ఆర్గనైజర్స్ చంటి, వెంకటేష్, మహేష్, బాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు
### పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి

**పెద్దేముల్,జనవరి 10, ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. రోడ్డు భధ్రత వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పెద్దేముల్ మండలం మారెపల్లి వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని అన్నారు. మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వరాదని, వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరి కలిగి యుండాలని అన్నారు. రొడ్డు భద్రత నియమ నిబంధనలను ప్రతిఒక్కరు తప్పనిసరి పాటించాలని అన్నారు.

## జెపి దర్గా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు



ఉర్సు ఉత్సవాల గురించి స్థానికులతో మాట్లాడుతున్న డిసిపి

**కొత్తూర్, జనవరి 10, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని ఇన్ముల్ నర్వలోని జేపీ దర్గాలో వచ్చే వారం నుంచి ప్రారంభమయ్యే ఉర్సు ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు శంషాబాద్ డీసీపీ రాజేష్ అన్నారు. శుక్రవారం ఆయన ఇన్స్పెక్టర్ నరసింహరావుతో కలిసి దర్గాను సందర్శించారు. ఈసందర్భంగా భక్తులు సౌకర్యవంతంగా ఉత్సవాల్లో పాల్గొనేలా అవసరమైన భద్రత చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర ఏర్పాట్ల గురించి సమీక్షించారు. స్థానిక ప్రజలు, భక్తులతో కూడా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయన్నారు. భక్తులు శాంతియుతంగా ఉత్సవాల్లో పాల్గొనేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు డీసీపీ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మురళిగౌడ్, దర్గా సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

### ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 10 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని అతి పురాతన చరిత్ర గల జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువ జామున ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ప్రత్యేక పూజలు, అర్చన, హారతుల అనంతరం స్వామివారు భక్తులను కటాక్షించారు. ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తదితర భక్త బృందం ఏకాదశి సందర్భంగా కనీవినీ ఎరుగని రీతిలో ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాము చేశారు. ఎన్నడూ లేని విధంగా ఏడాది ముక్కటి ఏకాదశి వేడుకలకు 40 వేల మందికి పైగా భక్తులు జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం విశేషం. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు వై. అంజయ్య యాదవ్, చౌలపల్లి ప్రతాపన రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, మాజీ జడ్పీ టీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, ఏసీపీ రంగస్వామి, షాద్‌నగర్ సీఐ విజయ్ కుమా ర్, నందిగామ సీఐ ప్రసాద్ పలువురు ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది, దేవాదాయ శాఖ ఉద్యోగులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, ప్రముఖులు, వ్యాపారులు, న్యాయవాదులు, ప్రజలు, భక్తులు దర్శనానికి పోటెత్తడంతో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు మీడియాతో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి నాడు ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా విష్ణు మూర్తిని దర్శిస్తే సమస్త పుణ్యపరంపరలు చేకూరుతాయని భక్తుల విశ్వాసమని, వైకుంఠ ద్వార దర్శనం నేపథ్యంలో భక్తులు సకల సౌకర్యాలు సమకూర్చడంతో పాటు ఆలయంలో ఆకుల వెంకటేశం గుప్త, అరుణ దంపతులు వారి కుమారుడు కీర్తిశేషులు రాఘవేందర్ గుప్త పేరిట భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.



స్వామివారి దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసివెళ్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి
#### మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 10 :** శ్రీ మహావిష్ణువు కృపాకటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంజయ్య యాదవ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులతో వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లిన ఆయన వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రజలకు, షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని భగవంతుడిని వేడుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు.



శ్రీవేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం ద్వార దర్శించుకున్న భక్తుల దృశ్యం

### శ్రీగోదామన్నార్‌రంగ నాయకస్వామి ఆలయంలో..

**ఘట్‌కేసర్, జనవరి 10, ప్రభాతవార్త:** శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని పలు వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల నిర్వహకులు భక్తులకు ఉత్తర ప్రవేశద్వారం నుంచి స్వామి దర్శనం కల్పించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ వేమనానగర్‌లోని శ్రీవిజయవెంకటేశ్వర స్వామి ఆలయం, గీతామం దిర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, ఎన్ఎఫ్‌సీనగర్‌లోని విశ్వేశ్వరగిరి క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి ఆలయం, ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి, శ్రీవేణుగోపాలస్వామి తదితర ఆలయాల్లో ముక్కోటి ఏకాదశికి సందర్బంగా భక్తులు స్వామి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి చంధనం, తులసీపూజ, పుష్పాలతో అర్చనలు చేశారు. ఆలయాలను మామిడి తోరణాలు, వివిధ రకాల పూష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎదులాబాద్‌లోని రంగనాయకస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం 5 గంటలకు భక్తులు భజన చేస్తూ పాటలు అలపించారు. స్థానికులే కాక హైదరాబాద్ నుంచి పెద్దసంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వంశపారంపర్య ధర్మకర్తలు ఆలయంలో విశేష పూజలు నిర్వహించి భక్తులకు, ప్రముఖులకు ఆశీర్వచనం అందజేశారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి ఎదులాబాద్‌లో రంగనాయకస్వామిని దర్శించకొని పూజలు చేశారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశార.

### ఉద్దెమర్రి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో..

**శామీర్‌పేట, జనవరి 10, ప్రభాతవార్త** ఉద్దెమర్రిలో వాగు పక్కనే పూర్వం భక్త రామదాసు హయాంలో అక్కన్న,మాదన్నలు నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి (శ్రీవిష్ణు,శివాలయంలో) ఆలయంలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) సందర్భంగ వేలాది మంది భక్తులు ఉత్తర ద్వారం ద్వారా విచ్చేసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని వాగు పక్కనే ఉన్న శ్రీవిష్ణు, శివాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగ జరిగాయి. తెల్లవారు జామున శ్రీవేంకటేశ్వరస్వామికి తిగుళ్ల వేంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణ పూజారులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి ఆ తరువాత భక్తులకు ఉత్తర ద్వారం ద్వార శ్రీస్వామి వారి దర్శనం కల్పించారు. అదే విధంగ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తరువాత అదే ఆలయంలో ఉన్న శివాలయంలో శివున్ని భక్తులు దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి)ని పురస్కరించుకుని ఆలయ కమిటీ వారు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పచ్చటి తోరణాలతో అలంకరించి భక్తుల రాక కోసం ఉత్తర ద్వారం ఏర్పాటు ముస్తాబు చేసి శ్రీస్వామి వారి దర్శనం కల్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరి ప్రసాద్, కమిటీ సభ్యులు బి.రవీందర్ గౌడ్, ఎస్.రాజిరెడ్డి,బి.రమేశ్, గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు దోసకాయల వెంకటేశ, పి.బాలనర్సింహ్మా, పలువురు నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి శ్రీస్వామి వారిని దర్శనం చేసుకున్నారు. వారితో పాటు ఉదయం నుంచి రాత్రి వరకు కూడ ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఆలయాన్ని నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి, మేడ్చల్ జిల్లా నుంచి, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలు, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల నుంచి ఉద్దెమర్రి పరసర గ్రామాల నుంచి కూడ పెద్ద ఎత్తున వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ ఆలయాన్ని వైకుంఠ ఏకాదశి సందర్భంగ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం,సుధీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ అజయ్‌యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు బుద్ధి శ్రీనివాస్, పలు గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పలువురు నాయకులు,భక్తులు పాల్గొని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అదే విధంగ అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని వైకుంఠ ఏకాదశి సందర్భంగ వేలాదిగ భక్తులు విచ్చేసి ఉత్తర ద్వారం ద్వార భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. రత్నాలయం ట్రస్ట్ చైర్మన్ టి.వెంకటేశం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. రత్నాలయ ప్రాంగణం అంత భక్తులతో కిటకిటలాడింది. అలియాబాద్ చౌరస్తా సమీపంలో ఉన్న శ్రీరమాసహిత సత్యనారాయణస్వామిని కూడ వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి ఉత్తరద్వారం ద్వార శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వివిధ గ్రామాల్లోని వైష్ణవ ఆలయాలను భక్తులు సందర్శించి శ్రీస్వామి వార్లను ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు.



మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకులు



శ్రీగోదామన్నార్‌రంగనాయకస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం నుంచి స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

## భూ భారతితో రైతన్నలకు మేలు
### అక్రమార్కుల ధరణి పీడ విరగడైంది : కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, జనవరి 10 ప్రభాతవార్త :** పల్లె నుంచి పట్నం వరకు భూ సమస్యలు తీర్చేందుకు కొత్త చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భూయాజమాన్య హక్కుల చట్టం (ఆర్‌వోఆర్) 2020 వల్ల తెలంగాణ ప్రజానీకం మొత్తం ఇబ్బందులు ఎదుర్కొందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అక్రమార్కులు,భూ కబ్జాదారులకు చుట్టంగా మారిన ధరణీ కొరలు పీకి.. భూ భారతి చట్టం 2025 పూపొం దించినట్లు తెలిపారు. ప్రజలందరి సూచలను, మేధావులు, రైతుల సలహా లు తీసుకుని సామాన్యుల సంక్షేమ ధ్యేయంగా భూ భారతిని తీసుకొచ్చా మన్నారు. గల ప్రభుత్వం వీఆర్‌వో సహా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేసి బీఆర్ఎస్ భూ కబ్జాదారులకు అనుకూలంగా మార్చుకున్నా రని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. గవర్నర్ ఆమోదించిన కొత్త ఆర్వోఆర్ చట్టం త్వరలోనే అమలులోకి తీసుకొస్తామని కెఎల్ఆర్ చెప్పారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
### -కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి
### -జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

**తాండూరు టౌన్ జనవరి 10,ప్రభాతవార్త :** తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూరు నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి ఒక ప్రకటన విడు దల చేశారు బుధవారం సాయంత్రం గాంధీభవన్లో నిర్వహిం చిన కాంగ్రెస్ రాజకీయ వ్యవ హారా ల కమిటీ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ బోతున్నామని ప్రకటించారు అందుకు రాజ్ కుమార్ స్పందిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం పెంచడానికి ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు బీసీలకు ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణలో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీసీల రిజర్వేషన్ల పెంపునకు తక్షణమే చర్యలు చేపట్టాలని రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.



ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి తదితరులు

## ఉత్తర ద్వార దర్శనం ఎంతో పవిత్రం
### రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడి

**మహేశ్వరం, జనవరి 10 ప్రభాతవార్త :** ప్రతీ ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జిల్లెల్లగూడలో గల వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్రమైన సందర్భంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముక్కోటీ ఏకాదశి యొక్క ఆధ్యాత్మికతను దాని మహిమను వివరించారు. ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో శాంతిని, సంతోషాన్ని,అభివృద్దిని తీసుకురావాలని ప్రార్థించారు. ఆలయానికి భారీ సంఖ్యంలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ విశేష దృశ్యంతో వెంకటేశ్వర దేవాలయం భక్తుల హర్షారవాలతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్‌రెడ్డి, మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ చల్లా కవితా బాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పరుశరాములు, విజయవర్ధన్ రెడ్డి, సుభాన్‌రెడ్డి, మురళి, రామ్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, శ్రీనివాస్, యాదగిరి యాదవ్ పాల్గొన్నారు.

## లోక రక్షకుడు ఏసుక్రీస్తు
### చర్చి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ జనవరి10 ప్రభాతవార్త** ఏసుక్రీస్తు లోక రక్షకుడు అని, ఆయన బోధనలు ప్రపంచానికి ఆదర్శమని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శుక్రవారం చేగూరు రెడ్డి కాలనీలో ఉన్న చర్చి వార్షికోత్సవంలో క్రైస్తవ బోధకుల తో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, జంగ నరసింహులు, హరినాథ్ రెడ్డి, కొమ్ము కృష్ణ,చంద్రపాల్‌రెడ్డి,జే సుదర్శన్ గౌడ్,సి నరసింహులు, మంకాల శ్రీశైలం, సాలయ్య,బుగ్గ శ్రవణ్,గుండాల వేణుగో పాల్, బొమ్మగల నర్సింలు, బి జంగయ్య గౌడ్, రాజు,ఆవుల శివ ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జనవరి 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ నుండి కొంగరకలాన్ మీదుగా మంగళ్ పల్లి వెళ్లే రోడ్డు అభివృద్ధికి ఆర్ అండ్ బి నిధుల నుండి రూ. 25 కోట్లు మంజూరు అయినట్లు ఆయన చెప్పారు. ఆదిభట్ల మున్సిపాలిటీ నుండి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు వరకు 3.25 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో ఆదిభట్ల మున్సిపాలిటీ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు తీరనున్నాయి. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు

## వేంకటేశ్వర ఆలయంలో ఎసిపి దంపతుల పూజలు
### స్వామివారిని దర్శించుకున్న సిఐ వియజ్‌కుమార్, ఎస్ఐ బలరాం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 10) :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి దంపతులు స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం గుండా వారు స్వామి దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా షాద్‌నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ఎస్ఐ బలరాంలు కూడా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు అధికారులను సన్మానించి, ఆశీర్వచనాలు అందజేశారు. పోలీసు శాఖకు చెందిన పలువురు సిబ్బంది స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



పూజలు చేస్తున్న షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి దంపతులు





## తిరుపతి వేంకటేశ్వరస్వామికి దర్శించుకున్న ఎమ్మెల్యే

**తలకొండపల్లి జనవరి 10, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశినీ పురస్కరించుకుని తెల్లవారుజామున కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనీ రైతుల ఇంట్లో పంటలు సమృద్ధిగా పండి ఆనందాలు విరాజిల్లాలని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు.అనంతరం దేవస్థానం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది...

## విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

**కొడంగల్ రూరల్, జనవరి 10, ప్రభాతవార్త :** నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. కొడంగల్ పట్టణంలోని కార్గిల్ కాలనీ 33కెవి లైన్ షిఫ్టింగ్ మరియు కొత్త "సిఎం "ఫీడర" పనుల కరనంగా,కొడంగల్ మరియు కొడంగల్ మండలంలోని అన్ని సబ్ స్టేషన్లు బందు ఉంట్టాయి, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గు గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుంది కావున వినయోగదారులు సహకరించగలరు ఎడిఇఅర్జున్ కుమార్ కోరడమైనది.

## విద్యా వలంటీర్ నెల వేతనం అందజేత



**తలకొండపల్లి జనవరి 10, ప్రభాతవార్త :** ఈరోజు గట్టుఇప్పల పల్లి గ్రామలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్కు ఒక నెల వేతనం లో బాగం 2 వేల రూపాయలు బాలకోటేశ్వర్ రావు (బిల్డింగ్ కాంట్రాక్టర్) గారు గ్రామ మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య గారి ద్వారా అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల భ్ధీ రమేష్ గారు, శ్రీనివాస్ గారు శరత్ చంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేయి గొంతులు విజయవంతం చేయాలి



**తలకొండపల్లి జనవరి 10, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రం దేవకి గార్డెన్ రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సభఅధ్యక్షత పోతుగంటి కృష్ణ మాదిగ గారు వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ మద్దిలేది మాదిగ పాల్గొని మాట్లాడుతూ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ తీసుకున్న చారిత్రక నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం కొందరి మాల సోదరుల స్వార్థపరుల కుట్రలకు తలొగ్గి వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్న రేవంత్ రెడ్డి మొండి వైఖరిని తిప్పికొట్టెందుకు... దండోరా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అన్న తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వేయి గొంతులు మాదిగల మహా ప్రదర్శన విజయవంతం చేయడానికి కవులు కళాకారులు ప్రతి మాదిగ డప్పును సంకకు వేసుకొని హైదరాబాద్ ప్రతి గ్రామం నుండి భారీగా తరాలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్, క్యాసారం శంకర్ రావు మాదిగ, బక్కని రవి మాదిగ, సీనియర్ నాయకులు చిట్టి బాబు మాదిగ, దర్వుల రాంచంద్రయ్య మాదిగ,తుడుం కిరణ్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు, కిరణ్ పూలే మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, బుర్ర రవి మాదిగ, పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, పులికంటి మైసయ్య మాదిగ ,మల్లెపోగు మల్లేష్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ తలకొండపల్లి మండల అధ్యక్షులు,పెరుమాండ్ల నారాయణ మాదిగ జుబీశీ మండల అధ్యక్షులు,సిద్ధపూర్ శ్రీకాంత్ మాదిగ, మూలి మహేష్ మాదిగ, సతీష్ మాదిగ అనంద్ మాదిగ అబ్బు రమేష్ కృష్ణ మాదిగ, బి జంగయ్య మాదిగ,సంజీవ మాదిగ,శివ కృష్ణ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల నోటిఫికేషన్ రద్దు : తహసీల్దార్

**కొడంగల్ రూరల్,జనవరి 10 ప్రభాతవార్త** రేషన్ డీలర్ల నోటిఫికేషన్ రద్దు రేషన్ డీలర్ భర్తీ కి జారీ చేసిన నోటిఫికేషన్ నం1/1567/2022ను ప్రభుత్వం రద్దు చేసినట్టు కొడంగల్ తహసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో రద్దయిన నోటిఫికేషన్ కాపీని ప్రజలకు సమాచారం తెలిసే విధంగా కార్యాలయంలో అందుబాటులో ఉంచారు త్వరలో రేషన్ డీలర్ల నోటిఫికేషన్ ప్రభుత్వం మరోసారి విడుదల చేస్తుందని తహసిల్దార్ విజయ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, అనిత,రికార్డ్ అసిస్టెంట్ సంధ్య గోపాల్, సాయిలు పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్‌లో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

**గజ్వేల్, జనవరి 10 (ప్రభాతవార్త):** శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం జగదేవ్‌పూర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిపించారు. ఉదయం 8 గంటలకు గణ పతి పూజ, 8.30 గంటలకు స్వస్తి పుణ్యహావాచనము, 9 గంటలకు ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం, 10గంటలకు స్వామివారి కళ్యాణం, 11.30 గంటలకు మహా మంత్రపుష్పం, వేద ఆశీర్వచనం, 12 గంటలకు తీర్థ ప్రసాద వితరణ, 12.30 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జగదేవ్‌పూర్‌లోని విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులతో పాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటచారి, గడియారం వెంకటేశంచారి, గడియారం స్వామిచారి, దిలాల్‌పూర్ యాదగిరిచారి, ముత్యాల విఠల్‌చారి, బ్రహ్మచారి పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**కొల్చారం, జనవరి 10 ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్ర వారం మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తులు మండల పరిధిలోని ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కొల్చారం మండల పరిధిలోని సంగాయపేట గ్రామంలో వెంకటాద్రి గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.



## వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి

**తలకొండపల్లి జనవరి 10, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలో దేవపడకల్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వారా ప్రవేశం శ్రీ వెంకటేశ్వ స్వామి వారికీ అర్చకులు పరవాస్తూ రామాచార్యులు ప్రతేక పూజ కార్యక్రమా లు నిర్వహించారు. ధనుర్మాసంలో నెలరోజులపాటు తెల్లవారుజామున 4:00 నుండి ఆలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. విష్ణు సహస్రనామాలు, గోవింద నామాలతో స్వామి వారిని ప్రతినిత్యం భక్తులు ఆరాధిస్తారు. ఈ కార్యక్రమములో చేర్మెన్ లి రాజ్ కుమార్ రెడ్డి, మందుకుమార్ రెడ్డి, కుమ్మరి శంకర్, రాజమోని తిరుపతి, ళి అంజయ్య గౌడ్,ఏ లక్ష్మయ్య,లి సిస్పల్ రెడ్డి, ఎలామందా రెడ్డి, హరికిషన్‌రెడ్డి, వెంకటరెడ్డీ, వెంకటస్వామి, గణేష్, రమేష్, రాజు తదితలు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించేవే పండుగలు

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి**

**తులేకలాన్ లో ఘనంగా ముక్కోటి ఏకాదశి , మదార్ సావుల ఉర్సు**



**ఇబ్రహీంపట్నం, జనవరి 10, ప్రభాతవార్త :** ప్రజల మధ్యన ప్రేమ , శాంతి , సౌభ్రాతృత్వం పెంపొందించడానికి పండుగలు దోహదం చేస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. తులేకలాన్ గ్రామంలో మదార్ సావుల దర్గా పునరుద్ధరణ చేసి ఐదేండ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తాంజనేయ దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్గా ఉర్సు ఉత్సవాలు , ముక్కోటి ఏకాదశి వేడుకలు ఒకేరోజు గ్రామస్థులంతా కలిసి వైభవంగా నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిదిగా హాజరైన వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ..గ్రామంలో అందరూ కలిసి మెలిసి గుడి , దర్గా , చర్చి నిర్మించుకొని మంచి వాతావరణాన్ని తయారుచేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గతంలో రాజకీయ కక్షలతో అట్టుడికిన గ్రామం నేడు సామరస్యానికి ప్రతీకగా నిలిచి , అభివృద్ధిలో అగ్రగామిగా ఎదిగిందని చెప్పారు. గ్రామం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన ఇంటలిజెన్స్ డిజిపి బత్తుల శివధర్ రెడ్డి ఆదర్శంగా యువత అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. గ్రామంలో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన భక్తాంజనేయ దేవాలయం , పోచమ్మ గుడి , మదార్ సావుల ధర్గా లను పునర్నిర్మాణం చేసుకోవడమేగాక , నూతనంగా శివాలయం , చర్చి ల నిర్మాణం కూడా జరిగిందని ఆయన వివరించారు. వీటితో పాటు రోడ్లు , ట్యాంకులు , డ్రైనేజీలు , పచ్చదనం , స్మశాన వాటికల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు పూర్తయినట్లు చెప్పారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయలు , మిగతా సమయాల్లో అభివృద్ధి అనే మంత్రం యువతకు బోదపడితే గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అన్నారు. గ్రామంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం ధర్గా కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండల తీళిళీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , మాజీ సర్పంచులు యాదగిరి , బీరప్ప , జయమ్మ , మాజీ ఎంపిటిసిలు నాగటి నాగమణి , బండ ఎంకమ్మ , సొసైటీ వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి , ఉపసర్పంచ్ బాసాని రాజిరెడ్డి , పోలీస్ రామచంద్రా రెడ్డి , యెర్నాగి రవీందర్ , గుజ్జ యాదగిరి , నాగటి నరేష్ , ధర్గా కమిటీ సభ్యులు కలకొండ బాష , జక్కుల నర్సింహ్మా , మల్లేష్ గౌడ్ , సత్తు జనార్ధన్ రెడ్డి , బత్తుల విజయరంగా రెడ్డి , కోడూరి శ్రీశైలం , తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జనవరి 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో వార్షిక నిర్వహణ పనుల కారణంగా శనివారం పలు చోట్ల కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 11 కేవీ సింగరేణికాలనీ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనులు జరుగుతున్న కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు సింగరేణికాలనీ, పటేల్‌నగర్ కాలనీలో విద్యుత్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే పుణ్యఫలం

**ఆలయ ధర్మకర్త సామ యమున భూపాల్ రెడ్డి**



**అత్తాపూర్ జనవరి10,ప్రభాతవార్త :** ఉత్తర ద్వార దర్శనంతో స్వామి వారిని దర్శించుకోవడం ద్వారా శ్రీ మహావిష్ణువు అనుగ్రహం కారణంగా సకల శుభాలు కలుగుతాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సామ యమున భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాజేంద్ర నగర్ మండల పరిధిలోని ఉప్పర్‌పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవ,సహస్రనామ అర్చన,విశేష అలంకరణ, ఉదయం 4 : 15లకు ఉత్తర ద్వారా దర్శనం ఉదయం 9 గంటలకు గోవిందమాల,విష్ణు సహస్రనామ,లలిత సహస్రనామ పఠనం కార్యక్రమాలను వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సామ యమున భూపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే పుణ్యఫలం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు,ఉప్పర్‌పల్లి గ్రామ ప్రజలు ,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో వాలీబాల్ పోటీలు

**కొమురవెల్లి, జనవరి 10, ప్రభాతవార్త :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు(శనివారం) వాలీబాల్ పోటీలను బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బొంగు రాజేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో నిర్వహించబోయే పోటీలు పాఠశాలలో ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతాయని, గెలుపొందిన మొదటి జట్టుకు రూ. 11,111, ద్వితీయ బహుమతిగా రూ,5,555 నగదు అందిచనున్నట్లు వివరించారు.



స్వామివారిని శోభ యాత్రను తీస్తున్న భక్తులు

## కొందుర్గులో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**కొందుర్గు జనవరి 10. ప్రభాతవార్త :** వైకుంఠ ఏకాదశి వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహ ఆలయం, శ్రీ శివ మారుతి రామాలయాలను పచ్చని తోరణాలతో రకరకాల పూలతో విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. తెల్లవారుజామునే భక్తులు దేవాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్తర ద్వారం నుండి పల్లకిపై శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయం నుండి గాడి బావి హనుమాన్ దేవాలయం వరకు శోభాయాత్ర తీశారు. శోభయాత్ర ముందు భక్తులు ఆడుతూ పాడుతూ , భజనలు చేస్తూ ముందుకు సాగారు. హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి తిరిగి లక్ష్మి నరసింహ ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. గ్రామస్తులు స్వామివారికి పండ్లు పూలు కొబ్బరికాయలు నైవేద్యం సమర్పించి మొక్కుబడిని తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో పూజ తర్వాత భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. అక్కడే ఆలయ కమిటీ వారు ప్రసాద వితరణ చేశారు. ఈ శోభాయాత్రలో ఆలయ చైర్మన్ చేవెళ్ల కృష్ణయ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పూజారి జంగం రాజేశ్వర స్వామి దంపతులు, కమిటీ డైరెక్టర్లు బోయ నర్సింలు, జగ్గమ్మల గోపాల్, శీలం వేణుగోపాల్, చిప్ప అమర్ లింగం, బుజ్జిగారి అశోక్, రిటైడ్ ప్రధానోపాధ్యాయులు నర్సిములు గౌడ్ తో పాటు లక్ష్మాయ్య య్య గౌడ్, బోయ శంకర్ ,కొమరబండ శ్రీశైలం, రాయికంటి రామస్వామి, విశ్రాంత పోలీస్ అధికారి కే.కృష్ణయ్య, కొందుటి బసప్ప, బసవమని శివ శంకర్, కావలి శీను, తమ్మలి సుధాకర్, మంగలి రామచంద్రయ్య, బొర్గె యాదయ్య, తోపాటు శశికళ గౌడ్, సులోచన, శ్రీదేవి, సునీత, లహరి గౌడ్, పద్మ మంజుల, తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు



**కేశంపేట జనవరి 10 ప్రభతవార్త** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాలలోని ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి . వేకువజాము నుండే భక్తులు ఆలయాల వద్దకు చేరుకొని బారులు తీరారు ప్రదక్షిణలు చేస్తూ ఆ దేవత మూర్తులను దర్శనాలు చేసుకున్నారు. ఈ పవిత్ర మైన రోజు మహావిష్ణువు ఆశీస్సులతో ఆరోగ్యం,ఆనందం, అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నట్లు భక్తులు తెలిపారు. కేశంపేట మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధవళగిరి గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు రామ్మోహన్ రావు, శివాజీ, గంప శ్యాంసుందర్ గుప్తా, పవన్ కుమార్ రెడ్డి, రాఘవ, శ్యాంసుందర్ రెడ్డి, గణేష్, మంచి కృష్ణయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**కొడంగల్ రూరల్,జనవరి 10 ప్రభాతవార్త** ఘనంగా ముందస్తు స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి సంబరాలు వేడుకలు.. స్థానిక నవీన ఆదర్శ హైస్కూల్ లో.ముందస్తు స్వామి వివేకానంద జయంతి మరి యు సంక్రాంతి వేడుకలు. ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేక పోటీలు , వ్యాసరచన పోటీలు .ఉపన్యాస పోటీలు ,ముగ్గుల పోటీలు. గాలిపటాల పోటీలు . నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు . వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డి.వి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష. ఉపాధ్యాయుల బృందం శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, అరుణ జ్యోతి ,అరుణ, ఫాతిమా,అత్తిక్, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**షాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హైతాబాద్ నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య ఆసుపత్రిని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ వైద్యం వ్యాపారం కాకూడదని సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అందుబాటులో వైద్యాన్ని ఉంచాలన్న లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఏఎంసీ చైర్మన్ మల్లేష్, వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, నాయకులు షాబాద్ దర్శన్, మహేందర్, రాజుగౌడ్, జనార్దన్ రెడ్డి, ఖాజామీయా, రవీందర్ నాయక్, చెన్నయ్య, అశోక్, సంజీవరెడ్డి, సుభాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస చారి, చంద్రారెడ్డి, గౌస్పాష బురాన్ దస్తగిరి యాదయ్య కృష్ణ సత్యనారాయణ రమేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్రలకు బిఆర్ఎస్ నేతలు భయపడరు

**సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేష్‌చంద్ర**

**చిన్నకోడూరు, జనవరి 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ చేసే కుట్రలు, కుతంత్రాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడేవారు కాదని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేష్‌చంద్ర అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపిపి కీసర పాపయ్య, నాయకులు జంగిటి శ్రీనివాస్‌తో కలసి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ముంచేందుకు పూనుకుందని ఆరోపించారు.రాష్ట్రాన్ని కాపాడేందుకు కెటిఆర్, హరీష్‌రావులు ముందు నడుస్తుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బందులు పెడుతుందని మండిపడ్డారు. బిఆర్ఎస్‌పార్టీ ఉద్యమాలతో పుట్టిందని కాంగ్రెస్ పెట్టే కేసులకు ఎవరూ భయపడరన్నారు. అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ సంవత్సర కాలంలో ప్రజలకు చేసింది శూన్యమని సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై పెట్టిన ఫోకస్ ఇచ్చిన హామీలమీద పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**గజ్వేల్ టౌన్, జనవరి 10 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొల్లూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించడంతోపాటు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. విద్యార్థులు పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లతామంగేశ్వరి మాట్లాడుతూ భోగి, కనుమ, సంక్రాంతి పండుగల ప్రాముఖ్యతను తెలియజేసి, పిండివంటలు చేసుకొని అందరూ ఆనందంగా గడపాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీతరాణి, హరిప్రసాద్, శ్రీనివాస్, శివలింగం, విద్యాసాగర్, ఉజ్వల, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో వైకుంఠ ఏకాదశి

**మేడ్చల్, జనవరి 10. ప్రభాతవార్త ః** వైకుంఠ ఏకాదశి వేడుకలను మేడ్చల్ మండలంలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు తరలివెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రావల్‌కోల్ గ్రామ శివారులో గల ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణతో స్వామి వారు ఉత్తర ద్వార దర్శనమిచ్చారు. భక్తులు వేలాదిగా తరలివెళ్లి దర్శించుకున్నారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదే విదంగా ఘన్‌పూర్‌లోని క్షేత్రగిరి గుట్టపై గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. గౌడవెళ్లి, గుండ్లపోచంపల్లి ఆలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు.

## పోలీస్ శాఖ సేవలపై క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయం తెలియజేయాలి

**జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి**



క్యూ ఆర్ కోడ్‌ను అతికిస్తున్న పోలీసు అధికారి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** డిజిపి డాక్టర్.జితేందర్ ఆదేశాను సారం తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయము తెలుసుకోవ దానికి నూతనంగా విడుదల చేసిన క్యూఆర్ కోడ్ పోస్టర్(సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్)ను వినియోగించుకొని జిల్లా ప్రజలు పోలీస్ సేవల పై అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అన్నారు. ఇట్టి క్యూఆర్ కోడ్ పోస్టర్ లను జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాల్లో, డి.ఎస్పి ఆఫీసులో, ఎస్‌పి ఆఫీసులో, సోషల్ మీడియా నందు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్యూఆర్ కోడ్ పెస్కాన్ చేసి వచ్చిన లింక్‌ను తెరచి వారి అభిప్రాయాలను తెలియజేయాలని ఎస్పీ కోరారు.

## పాఠశాలలో ముందస్తు ముగ్గుల పోటీలు



**కొడంగల్ రూరల్,జనవరి 10 ప్రభతవార్త** కొడంగల్ పట్టనములో నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీ లు నిర్వహించడం జరిగింది. ముందస్తుగానే స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి సంబరాలు వేడుకలు.. స్థానిక నవీన ఆదర్శ హైస్కూల్‌లో ముందస్తు స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి వేడుకలు . ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేక పోటీలు , వ్యాసరచన పోటీలు .ఉపన్యాస పోటీలు ,ముగ్గుల పోటీలు. గాలిపటాల పోటీలు . నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డి.వి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష. ఉపాధ్యాయుల బృందం శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, అరుణ జ్యోతి, అరుణ,ఫాతిమా, అత్తిక్, పాల్గొన్నారు.

## స్వామివారికి వెండి ఆభరణాల సమర్పణ

**ఘట్‌కేసర్, జనవరి 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామికి ఎరుకల సందీప్‌గౌడ్ వెండి ఆభరణాలును సమర్పించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ప్రధానాలయమైన శివాలయంలోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామికి వెండి కిరీటం, శంకుచక్రాలు, పాదాలు చేయించి బహుకరించారు. ఎరుకల సందీప్‌గౌడ్ కుటుంబసభ్యులు మేళతాళాలతో వెండి అభరణా లను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో స్వామికి సమర్పించారు. ఈసందర్బంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కావేరి మచ్చేందర్‌రెడ్డి,నాయకులు మచ్చేంధర్‌రెడ్డి, ప్రభాకర్, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



స్వామికి వెండి అభరణాలు సమర్పించిన భక్తులు

## పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్ : అంజయ్య

**అక్కన్నపేట, జనవరి 10, ప్రభాతవార్త :** పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జేరిపోతుల అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కొంత మంది గతంలో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది అయిన ఖర్చులను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూ రైన చెక్కులను పార్టీ నాయకులతో కలసి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొర్ల స్వప్నశ్రీనివాస్, సారయ్య, గొర్ల రమేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**Notice Under Section 17 Of Securitization Act Raw Provisions Of The Recovery Of Debts And Bankruptcy Act, 1993 And The Debts Recovery Tribunal (procedure) Rules, 1993 As Amended From Time To Time.**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT: HYDERABAD**

I.A NO. OF 2024
IN S.A. No. 471 of 2024

Between:
Smt.Karre Radha ...Petitioner/Applicants
AND
LIC Housing Finance Limited and Another ...Respondent/Respondent

To,
Mr.Satyanand Kumar S/o. late Vittalappa, aged 46 years, Occ:- Pvt.Employee, R/o.H.No.5-7-42, Indira Chowk, Tandur, Vikarabad District. Telangana.

An application under Section 17(1) of the Securitization & Reconstruction of Financial Assets & Enforcement of Security Interest Act, 2002 has been filed before this Tribunal (A copy of application is enclosed).

Show cause as to why the relief prayed for should not be granted. You are required to file reply, if any, in your defence in the paper book form in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before this Tribunal on 14-02-2025 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of the reply to the SA to the Counsel for the Applicant.

1. A copy of the application is enclosed herewith. The copy of the annexures is also enclosed. A digital copy of the application along with all annexures is also available on DRT system. You are directed to get the same downloaded along with all the annexures on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement by using the link...........

Given under my hand and the seal of this Tribunal on this 10th day of January 2025.

By order of Tribunal
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD.

